# గెలుపు పక్కా.. మెజార్టీయే లెక్క..

- ఓటు మీ బాధ్యత.. అభివృద్ధి నా బాధ్యత
- రైతులను సంపినోళ్లు కావాలా? సాదుకున్న కేసీఆర్ కావాలా ?
- రేవంత్ రోత మాటలు నమ్మవద్దు
- భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి
- టేకుమట్లలో ప్రజా ఆశీర్వాద యాత్ర

టేకుమట్ల, నవంబర్ 11 : నియోజకవర్గంలోని ఏ గ్రామానికి వెళ్లినా గెలుపు పక్కా అని, ఇక మెజార్టీ ఎంతో ఓట్ల లెక్కింపులో తెలుస్తుందని ప్రజలు నిండు మనస్సుతో తనను ఆశీర్వదిస్తున్నారని బీఆర్ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం చిట్యాల మండలం (ప్రస్తుతం టేకుమట్ల మండలంలో కలిసినవి) కాల్వపల్లి, గిద్దెముత్తారంతో పాటు టేకుమట్ల మండలం రాఘవాపూర్, గర్మిళ్లపల్లి, కలికోటపల్లి, బోయినిపల్లి, వెలిశాల, రామకృష్ణాపూర్ (వీ), ద్వారకపేట, బూర్నపల్లి, వెంకట్రావ్‌పల్లి గ్రామాల్లో గండ్ర ప్రజా ఆశీర్వాదయాత్ర చేపట్టారు. మహిళలు కోలాటం, మంగళ హారతులు, డప్పుచప్పుళ్లతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ.. నా పనితనం చూసి ఓటు వేసి గెలిపిస్తే సంక్షేమ పథకాలు అందించి ఆర్థిక, సామాజికంగా అభివృద్ధి చేయడం బాధ్యతగా తీసుకుంటానని అన్నారు. కాంగ్రెస్‌లో వారి సమస్యలు పరిష్కరించుకోలేక ఢిల్లీకి వెళ్తున్నారని విమర్శించారు. ఇక ప్రజలను ఎలా పట్టించుకుంటారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో కరెంట్ కష్టాలు చూసినం, కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల కరెంట్, సాగు, తాగు నీరు, రైతుబంధు, రైతు బీమా ఇచ్చి భరోసా ఇచ్చిందన్నారు. ఒకడు 3 గంటల కరెంట్ చాలు అంటే, మరొకడు వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టాలని చూస్తున్నారని, రైతులను సంపిన పార్టీల మాయమాటలు నమ్మితే గోసపడుతామన్నారు. కంటికి రెప్పలా కాపాడుకుంటున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని ఆదరించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని, జనవరి నుంచి రూ.400లకు గ్యాస్ ఇస్తుందన్నారు. సన్న బియ్యం, రైతు బంధు రూ.16 వేలకు పెంపు, పింఛన్ల పెంపు, సౌభాగ్యలక్ష్మి ద్వారా మహిళలకు ఆర్థిక సాయం అందించడం తదితర బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. నూతన మండలంగా ఏర్పడిన టేకుమట్లకు ప్రభుత్వ కార్యాలయాలు తెచ్చానని, రోడ్లు వేయించానని, వరదలకు కొట్టుకుపోయిన వంతెను తాత్కాలికంగా పునరుద్ధరించానని, త్వరలోనే నిర్మాణం పూర్తి చేసి రవాణా కొనసాగిస్తానని అన్నారు. మీరు నాకు ఒక్క ఓటు వేస్తే నాతో పాటు నా సతీమణి గండ్ర జ్యోతి, కుమారుడు గౌతమ్‌రెడ్డి నిరంతరం మీ వెంటే ఉండి సేవ చేస్తామన్నారు. ఇప్పటికే జీఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా యువతకు డ్రైవింగ్ లైసెన్స్‌లు, పోటీ పరీక్షలకు ఉచితంగా శిక్షణ ఇప్పించి ఎంతో మందిని ఉద్యోగస్తులను చేశామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి ప్రతి రోజూ అన్నం పెట్టి వారి ఆకలి తీరుస్తున్నామన్నారు. ప్రచారంలో జడ్పీటీసీలు పులి తిరుపతిరెడ్డి, గౌరై సాగర్, ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, కూర సురేందర్‌రెడ్డి, సట్ల రవి, మం చాల మొగిలి, లింగారెడ్డి, అంజిరెడ్డి, పోశాలు, మహిపాల్‌రెడ్డి, ఎన్ రవీందర్, లచ్చిరెడ్డి, రామారావు, జీ సారయ్య, సునీతారెడ్డి, విజేందర్‌రెడ్డి, రామకృష్ణ, శ్రీను, మొగిలి, మహేశ్, కుమార్, రాజు, ప్రవీణ్‌రావు, విఘ్నేశ్, అనిల్ పాల్గొన్నారు.


గండ్ర వెంకట రమణారెడ్డికి స్వాగతం పలుకుతున్న బీఆర్ఎస్ నాయకులు


అంబేద్కర్ సెంటర్‌లో పూలు కొనుగోలు చేస్తున్న మహిళలు

# నేడే దీపావళి

- వేడుకలకు సిద్ధమైన జిల్లా ప్రజలు
- సందడిగా అంబేద్కర్ సెంటర్
- నోముల సామగ్రి కొనుగోలు

కృష్ణకాలనీ, నవంబర్ 11 : దీపావళి పండుగను వైభవంగా జరుపుకునేందుకు జిల్లా వాసులు సిద్ధమయ్యారు. తమ కోరికలు నెరవేర్చాలని లక్ష్మీదేవతను పూజించనున్నారు. నోములు నోచుకొని పటాకులు కాల్చి సంబురంగా గడపనున్నారు. దీపావళిని పురస్కరించుకుని పటాకుల వ్యాపారులు జిల్లా కేంద్రంలోని మున్సిపల్ మైదానంలో దుకాణాలు ఏర్పాటు చేశారు. ప్రజలు భారీగా పటాకులు కొనుగోలు చేస్తున్నారు. దీంతో మున్సిపల్ మైదానం సందడిగా మారింది. లక్ష్మీదేవత, నోములకు ఎక్కువ మొత్తంలో పూలు వినియోగించనున్న నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్, జయశంకర్ సెంటర్, గణేశ్ చౌరస్తా సందడిగా మారాయి.

## మేరు సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

శాయంపేట, నవంబర్ 11 : హనుమకొండ జిల్లా మేరు సంఘం నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా అడ్‌హక్ కమిటీ కన్వీనర్, రాష్ట్ర ఎన్నికల పరిశీలకుడు తాళ్ల సంపత్ కుమార్, జిల్లా ఎన్నికల అధికారి పెండ్యాల హరిప్రసాద్ తెలిపారు. అధ్యక్షుడిగా తాళ్ల దయానంద్, ప్రధాన కార్యదర్శి గా పొడిశెట్టి గణేశ్ (శాయంపేట), కోశాధికారిగా కొట్టూరు భిక్షపతి (ఆత్మకూరు), ఉపాధ్యక్షులుగా మాడిశెట్టి గోపి (పరకాల), రాపర్తి శ్రీనివాస్ (కాజీపేట), గూడూరు సతీశ్ కుమార్ (దామెర), రాపర్తి శ్రీధర్ (కాజీపేట), అడప కరుణాకర్ (హనుమకొండ), కార్యదర్శులుగా గట్ల సంతోష్ (హసన్‌పర్తి), మాడిశెట్టి రమేశ్ (పరకాల), ఓదెల శంకర్ (వేలేరు), గూడూరు రాజు (దామెర), ఒడపెల్లి శ్రీనివాస్ (భీమదేవరపల్లి), నిర్వాహక కార్యదర్శులుగా కీర్తి రవి (హనుమకొండ), పొడిశెట్టి కృష్ణమూర్తి (శాయంపేట), రామగిరి భాస్కర్ (కమలాపూర్), ఓదెల కనకయ్య (హసన్‌పర్తి), గట్ల సత్యనారాయణ (ధర్మసాగర్) ఎన్నికైనట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కర్నె రవీందర్, గూడూరు బాలాజీ, నన్నె లక్ష్మణ్, వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, మేరు కులస్తులు పాల్గొన్నారు.

## న్యూసెన్స్ చేసిన ఆరుగురిపై కేసు

శాయంపేట, నవంబర్ 11 : మండల కేంద్రంలో అర్ధరాత్రి న్యూసెన్స్ చేస్తున్న ఆరుగురు యువకులను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై దేవేందర్ శనివారం తెలిపారు. శుక్రవారం అర్ధరాత్రి పోలీసు సిబ్బంది పెట్రోలింగ్ చేస్తుండగా జీవన్‌నగర్ కూడలి వద్ద యువకులు మద్యం సేవించి, బైక్ హారన్లు మోగిస్తూ పట్టుబడినట్లు చెప్పారు. ఆరుగురు యువకులను, రెండు బైక్‌లను పోలీస్ స్టేషన్‌కి తీసుకొచ్చి, వారి తల్లిదండ్రులను పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చామని, టౌన్ న్యూసెన్స్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేశామని ఎస్సై పేర్కొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

శాయంపేట, నవంబర్ 11 : మండల కేంద్రానికి చెందిన మాచర్ల శ్రీనివాస్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా, శనివారం ఆయన దశదినకర్మ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర దంపతుల సూచనల మేరకు స్థానిక ఉప సర్పంచ్ దైనంపెల్లి సుమన్ ఆ కుటుంబాన్ని పరామర్శించి క్వింటాల్ బియ్యాన్ని అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజేందర్, కోల కిషన్, ఇమ్మడిశెట్టి శ్రీనివాస్, రాజ్ మహమ్మద్, శ్రీరామోజు ప్రదీప్‌కుమార్, తట్ల సాయి తదితరులు పాల్గొన్నారు.


శ్రీనివాస్ కుటుంబానికి బియ్యం అందజేస్తున్న ఉప సర్పంచ్ సుమన్

# ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు

- ఆభివృద్ధి చేసే నాయకుడిని ఆశీర్వదించండి
- బీఆర్ఎస్ జిల్లా ఆధ్యక్షురాలు గండ్ర జ్యోతి

రేగొండ (గోరికొత్తపల్లి), నవంబర్ 11 : ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని, నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే నాయకుడైన బీఆర్ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని ప్రజలు ఆశీర్వదించాలని పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి కోరారు. ప్రచారంలో భాగంగా శనివారం గోరికొత్తపల్లి మండలంలోని చిన్నకోడెపాక, రాజక్కపల్లె, బాలయ్యపల్లె, విజ్జయ్యపల్లె, దామరంచపల్లె గ్రామాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మటిక సంతోష్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో గండ్ర జ్యోతి మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో తెలంగాణలోని గడప గడపకూ ఏదో ఒక సంక్షేమ పథకం అందిందన్నారు. ప్రజలు మరోసారి గండ్రకు అవకాశం ఇస్తే రానున్న రోజుల్లో గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ప్రతిపక్షాల నాయకులు ఎన్నికలు రాగానే మాయమాటలు చెప్పి, దొంగ ఏడ్పులు ఏడుస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించి అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండి మంచి, చెడు ఆలోచించి, పని చేసే వారికి అవకాశం కల్పించాలన్నారు. ముచ్చటగా మూడోసారి కేసీఆర్ సీఎం కావాలన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, పరిపాలనా సౌలభ్యం కోసం గోరికొత్తపల్లిని మండలం చేయడంతో పాటు నాలుగు గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేశామని, దీంతో అవి మరింత అభివృద్ధి చెందుతాయన్నారు నిత్యం ప్రజా సంక్షేమం కోసం పనిచేసే గండ్ర వెంకటరమణారెడ్డిని ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఆధికారంలోకి రాగానే బీఆర్ఎస్ ప్రకటించిన మ్యానిఫెస్టోలోని పథకాలను అమలు చేస్తామన్నారు. ప్రచారంలో రేగొండ, గోరికొత్తపల్లి మండలాల ఎన్నికల ఇన్‌చార్జిలు గండ్ర అభిలాష్‌రెడ్డి, సుజిత్‌రెడ్డి, జడ్పీటీసీ సాయిని విజయ, సర్పంచ్‌లు గుండు బు చ్చమ్మ, భాగ్యలక్ష్మి, అంబాల చందు, పాతపెల్లి సంతోష్, ఎంపీటీసీ ఎంఏ హమీద్, గండు కుమార్‌గౌడ్, నాయకులు జూపాక నీలాంబరం, బైకాని సదయ్య, రాజయ్య, బండి కిరణ్‌గౌడ్, చిగురుమామిడి రాజు, వంచనగిరి వీరేశం, కానుగంటి శ్రీనివాస్, నిమ్మల రాజు, సుధాకర్, మోహన్‌రావు, గండు సదానందం, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


మహిళను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ భూపాలపల్లి అధ్యక్షురాలు గండ్ర జ్యోతి

# పదేండ్ల అభివృద్ధికి పట్టం కట్టండి

- గండ్రను భారీ మెజార్టీతో గెలిపించండి
- యూత్ నాయకురాలు వైశాలిరెడ్డి
- ఊరూరా శ్రేణుల ప్రచార జోరు

గణపురం, నవంబర్ 11 : పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధికి పట్టం కట్టాలని రాష్ట్ర యూత్ నాయకురాలు గండ్ర వైశాలిరెడ్డి, ప్రియాంకరెడ్డి అన్నారు. బీఆర్ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని చెల్పూర్ పరిధి వీరయ్యపల్లి ఎస్సీ, ఓసీ, బీసీ కాలనీల్లో శనివారం వారు ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటువేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వైశాలిరెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాయని, సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ అందాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్‌రావు, ఎంపీటీసీ చెన్నూరి రమాదేవీ మధూకర్, అల్లూరి శ్రీనివాస్, కనకరాజు పాల్గొన్నారు.

### శాయంపేటలో..

శాయంపేట : బీఆర్ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోరుతూ మండలంలోని శాయంపేట, కొప్పుల గ్రామాల్లో ఆ పార్టీ ముఖ్య నేతలు ఇంటింటా తిరుగుతూ శనివారం ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటేసి మరోసారి ఎమ్మెల్యేగా గండ్రను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో గోలి మాధురీ మహేందర్‌రెడ్డి, మేకల శ్రీనివాస్, వంగాల నారాయణరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### రేగొండలో..

రేగొండ : నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే నాయకుడికి అవకాశం ఇస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మోడెం ఉమేష్‌గౌడ్ అన్నారు. శనివారం రేగొండ మండల కేంద్రంలో టౌన్ అధ్యక్షుడు కోలెపాక భిక్షపతి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అలాగే లింగాల, బాగిర్థిపేట, రాయపల్లె, పోనగల్లు, పోచంపల్లె, రంగయ్యపల్లె గ్రామాల్లో కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్ అభ్యర్థి గండ్రను గెలిపించాలని కోరారు. ప్రచారంలో మండలాధ్యక్షుడు అంకం రాజేందర్, మైస సుమలత, భిక్షపతి, కేసిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, సామాల పాపిరెడ్డి, కుందూరు విద్యాసాగర్‌రెడ్డి, కుసుంబ రంజిత్, గంపల లింగయ్య, గోగుల ఆశోక్‌రెడ్డి, గంజి రజినీకాంత్, మడగాని రాంచంద్రు, గుర్రాల సుమన్‌రెడ్డి, గడ్డం సుధాకర్, మేకల రాజు, కళ్లెం రవి, అజయ్, తిరుపతి, రాజు, రాజిరెడ్డి, పోశాలు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.